రైతుబడి అగ్రిషోలో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

2 లక్షల పైబాకీ చెల్లిస్తేనే రుణమాఫీ

- మంత్రి తుమ్మల

నల్లగొండ ప్రతినిధి, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్న రైతులు.. ఆపైన ఉన్న మొత్తాన్ని బ్యా ంకులకు చెల్లిస్తేనే వారికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు స్పష్టంచేశారు. ఇలాం టి ఖాతాలు రాష్ట్రంలో 10 వేల నుంచి 12 వేల వరకు ఉంటాయని, రాష్ట్రంలో 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమా ఫీ చేశామని వెల్లడించారు. శనివారం నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో రైతుబడి య్యూటూబ్ చానల్ ఏర్పాటు చేసిన అగ్రి ఎక్స్‌పోను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేయబోమని స్పష్టంచేశారు.

100% రుణమాఫీ అయితే రాజీనామా చేస్తా

- సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి సవాల్

హైదరాబాద్, ఆగస్టు17 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ వందశాతం అయినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటానని సీఎం రేవంత్‌రెడ్డికి బీజేపీ శాసన సభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఏ గ్రామానికైనా వెళ్లి రైతుల సమక్షంలోనే చర్చ పెడుదాం.. రుణమాఫీ 100శాతం పూర్తయిందని రైతులంటే నేను దేనికైనా సిద్ధం. కాలేదని చెబితే రేవంత్‌రెడ్డి రాజకీయాల నుంచి తప్పుకొంటారా? రాజీనామా చేస్తారా? ఏం చేస్తారో చెప్పాలి' అని సవాల్ విసిరారు.

'సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించండి'

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్‌లో వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. శనివారం అసోసియేషన్ అధ్యక్షుడు రాంచందర్‌రావు సచివాలయంలో డిప్యూటి సీఎం విక్రమార్కను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

రుణమాఫీపై రణరంగమే

- ప్రతి గ్రామంలో రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరిస్తాం
- రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుంచి వారం పాటు అదే పనిలో
- కలెక్టర్, మంత్రి, సీఎం, గవర్నర్‌కు ఆ వివరాలు అందిస్తాం
- అప్పటికీ సర్కారు స్పందించకుంటే ప్రత్యక్ష కార్యాచరణ
- రుణమాఫీ పూర్తయితే కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లెందుకు?
- బీజేపీ జెండాతోనే చచ్చిపోతానని మోదీ, షాతో అన్న రేవంత్
- దీనిపై రేవంత్‌రెడ్డి వివరణ ఇవ్వాలి.. కేటీఆర్ డిమాండ్

తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశమైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలన్నదే తమ ఉద్దేశమని, దీని కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. గ్రామస్థాయిలో రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వంపై బీఆర్ఎస్ పరంగా ఒత్తిడి తెస్తామని తెలిపారు. శనివారం తెలంగాణభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో పాల్గొన్న ఆయన.. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయ్యిందని, మిగిలిన వారికి కాలేదని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో రైతుల వివరాలను సేకరించాలని నిర్ణయించామని అన్నారు. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా వివరాలు సేకరిస్తామని చెప్పారు. 973 పీఏసీఎస్‌ల్లో చైర్మన్లు, డైరెక్టర్లు బీఆర్ఎస్ వాళ్లేనని, రైతుబంధు సమితి సభ్యులతో తమకు బలమైన వ్యవస్థ ఉన్నదని, వారి ద్వారా వివరాలను సేకరిస్తామని వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, సీనియర్ నాయకులు బాధ్యత తీసుకుంటారని వివరించారు. వారం పాటు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ప్రకటించారు. ముందుగా ప్రతి మంత్రి నియోజకవర్గం నుంచి సీఎం నియోజకవర్గం వరకు వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందిస్తామని, జిల్లా కలెక్టర్లను కలిసి వినతిపత్రం ఇస్తామని వెల్లడించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రస్థాయిలో వ్యవసాయశాఖ కార్యదర్శి, ఆ శాఖ మంత్రిని కలుస్తామని అన్నారు. ఆ తర్వాత సీఎం, గవర్నర్‌ను కలిసి వినతిపత్రం ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పందనరాకుంటే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని స్పష్టంచేశారు. రుణమాఫీపై ప్రభుత్వానికి సమయం ఇస్తున్నామని, అంతవరకు సంయమనం పాటిస్తామని చెప్పారు. రైతులకు రుణవిముక్తి చేయాలన్నదే తమ లక్ష్యమని తేల్చిచెప్పారు. రైతులు అసంతృప్తి, అసహనంతో ఉ న్నారని అన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని విఫలమయ్యారని, భంగపడ్డారని తెలిపారు. వందశాతం రుణమాఫీ అయ్యిందని చెప్పి.. కలెక్టరేట్లలో రుణమాఫీ కానివాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు ఎందుకు పెట్టారని నిలదీశారు.

47 లక్షల్లో 22 లక్షల మందికేనా?

47 లక్షల మందికి రూ.49 వేల కోట్లు రుణమాఫీకి కావాలని స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశంలో తేల్చారని కేటీఆర్ గుర్తుచేశారు. అయితే రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అంటూ క్యాబినెట్ తీర్మానం చేసి, రూ.26 వేల కోట్లకు బడ్జెట్ ఆమోదించిందని, చివరికి రూ.17 వేల కోట్లతో మమ అనిపించారని ఆరోపించారు. 22 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారని, మిగతా 25 లక్షల రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రుణమాఫీపై బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్‌కు దాదాపు 1.20 లక్షల ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాన్నుంచి దృష్టిమళ్లించే చర్యలకు కాంగ్రెస్ దిగుతున్నదని మండిపడ్డారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేయించటం దేనికి సంకేతం అని నిలదీశారు. సిద్దిపేటలో ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడిచేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డి లాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారని, అటు.. సీఎం అధికారిక మీడియా ఆలిండియా సర్వీస్ అధికారులపై దాడి చేస్తున్నదని ఆరోపించారు.

ఫాక్స్‌కాన్ విస్తరణ లేనట్లేనా?

బీఆర్ఎస్ సర్కారు ఉన్నప్పుడు ఫాక్స్‌కాన్ సంస్థ హైదరాబాద్‌లో లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నదని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం వల్ల ఆ కంపెనీ వెనక్కి వెళ్ళిపోయిందా? 40 వేల ఉద్యోగులతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ను బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంస్థ చెప్పటం దేనికి నిదర్శనం? అని ప్రశ్నించారు. ఫాక్స్‌కాన్ పెట్టుబడులు, విస్తరణపై నిజాలు బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. ఫాక్స్‌కాన్ ఒక దశ నిర్మాణం పూర్తయ్యిందని, ప్రారంభానికి సిద్ధమైందని తెలిపారు. దీని ద్వారా 25 వేల ఉద్యోగాలు రాబోతున్నాయని, తదుపరి విస్తరణను ఫాక్స్‌కాన్ చేపడుతుందా? లేదా? అన్నది సీఎం చెప్పాలని అన్నారు. సీఎం మాటలు, దుష్ప్రచారం వల్లే ఆ కంపెనీ బెంగళూరుకు పోయిందా? అని అనిపిస్తున్నదని వెల్లడించారు.

కమిషన్ ముందుకు వెళ్తా

యథాలాపంగా చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పినా మహిళా కమిషన్ నోటీస్ ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. ఈ నెల 24న మహిళా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడించారు. హాజరుకావటమే కాదు.. గత 8 నెలలుగా కాంగ్రెస్ పాలనలో మహిళలపై జరిగిన దురాగతాల వివరాలను అందజేస్తానని పేర్కొన్నారు.

గూండా రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోం: రాజీవ్‌సాగర్

రైతు రుణమాఫీ ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నివాసాలపై దాడులకు దిగుతుందని కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అధికారిక నివాసంపై కాంగ్రెస్ గూండాల దాడిని ఆయన ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకు సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గుండాగిరిని సహించేదిలేదని హెచ్చరించారు.

రేవంత్ చివరి మజిలీ బీజేపీతోనేనట

సీఎం రేవంత్‌రెడ్డి తన రాజకీయ మజిలీ బీజేపీతోనేనని, త్వరలోనే తన బృందంతో ఆయన బీజేపీలో చేరటం ఖాయమని కేటీఆర్ అన్నారు. తాను పుట్టింది బీజేపీలోనేనని, చివరికి బీజేపీలోనే తన రాజకీయ ప్రస్థానం ముగుస్తుందని, అదే జెండా కప్పుకొని చనిపోతానని ప్రధాని మోదీ, అమిత్ షాకు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. తనకు ఢిల్లీ నుంచి సమాచారం అందిందని వెల్లడించారు. ఇది వాస్తవమా? కాదా? రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు. రేవంత్‌కు మోదీ అంటే భయం అన్న విషయాన్ని సన్నిహితుల వద్ద సీఎం చెప్పారని, అందుకే కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడటానికి భయపడ్డారని ఆరోపించారు. అదానీపై 22న నిరసన కార్యక్రమాలకు కాంగ్రెస్ జాతీయ నాయకత్వం పిలుపునిచ్చిందని, ఈ నిరసనలో రేవంత్ పాల్గొంటారా? లేదా? చూడాలని అన్నారు. అదానీకి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ నేత రేవంత్ అని చెప్పారు.

రుణమాఫీపై బీఆర్ఎస్ కార్యాచరణ

- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీపై పార్టీ పరంగా కార్యాచరణను రూపొందించడానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో రుణమాఫీలో ప్రభుత్వ వైఫల్యంపై అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అభిప్రాయాలను తీసుకున్నారు. రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత పార్టీ, ప్రజాప్రతినిధులపై ఉందని, వారికి భరోసా ఇచ్చి రుణమాఫీ అయ్యే విధంగా పోరాడాలని నిర్ణయించారు. రుణమాఫీ కాని రైతుల వివరాలను సేకరించి ప్రభుత్వ స్పందనకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, సత్యవతి రాథో డ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశ్, కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రె డ్డి, మాణిక్ రావు, చింత ప్రభాకర్, బండారు లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు వాణిదేవి, దేశపతి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద్, చింతా ప్రభాకర్

రేవంత్ గద్దె దిగు

- రుణమాఫీ చేయడంలో పూర్తిగా విఫలం
- 25 లక్షల మంది రైతులకు ఎగనామం
- రైతులను మోసం చేసి దైవద్రోహం
- మరో రైతాంగ ఉద్యమానికి బీఆర్ఎస్ శ్రీకారం
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ చేయడంలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న చేస్తామని చెప్పి.. పద్రాగస్టుకు వాయిదా వేసి ఇప్పటికీ పూర్తి స్థాయిలో చేయలేదని మండిపడ్డారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, చింత ప్రభాకర్, కాలేరు వెంకటేశ్, బండారు లక్ష్మారెడ్డి, మాణిక్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ అయిందని రాష్ట్రంలో ఏ గ్రామంలోనైనా నిరూపించాలని, తాను ఎక్కడికైనా, ఎప్పుడైనా రావడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులనే కాదు దేవుళ్లను మోసం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిది విమర్శించారు. తనకు రాజీనామాలు కొత్త కాదని, రెండు సార్లు ఎమ్మెల్యే పదవికి, ఒకసారి మంత్రి పదవికి రాజీనామా చేసిన చరిత్ర తనదని, ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి పారిపోయిన చరిత్ర రేవంత్‌ది అని విమర్శలు చేశారు.

25 లక్షల మందికి ఎగనామం

అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిసెంబర్ 9న సోనియాగాంధీ పుట్టిన రోజు కానుకగా రూ. 40 వేల కోట్లు ఏకకాలంలో చేస్తానని చెప్పాడని, పార్లమెంట్ ఎన్నికల్లో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టుకు 31వేల కోట్లు చేస్తానని, బడ్జెట్‌లో 26 వేల కోట్లు మాత్రమే పెట్టారని హరీశ్‌రావు చెప్పారు. అసెంబ్లీలో రుణమాఫీ, రైతు భరోసా మీద చర్చ పెట్టాలని పట్టుపట్టినా ముఖం చాటేసి పారిపోయిందని విమర్శించారు. పంద్రాగస్టుకు రుణమాఫీ అయిపోయిందని ప్రకటిస్తే.. లెక్కలు చూస్తే కేవలం 17 వేల కోట్లు మాత్రమే తేలిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలప్పుడు రైతుల సంఖ్య 47 లక్షలు అని చెప్పి 22 లక్షల మంది రైతులకు మాత్రమే చేశారని, సుమారు 25 లక్షల మంది రైతులకు ఎగనామం పెట్టినట్టు రికార్డులే చెబుతున్నాయని మండిపడ్డారు.

మాట తప్పెటోడిని కాదు

రుణమాఫీ చేసిన, రాజీనామా అని రంకెలేస్తున్న రేవంత్‌రెడ్డి.. ఆగస్టు15లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీల్లోని 13 హామీలను సంపూర్ణంగా నెరవేరిస్తే తాను రాజీనామాకు సిద్ధమని ఆనాడు ప్రకటించానని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు రుణమాఫీ చెయ్యక రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. రుణమాఫీ చేయలేక చేతులెత్తేసినందుకు రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాల్సిందిపోయి, తన రాజీనామా అడగడంపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

రైతుకు మోసం.. దైవానికి ద్రోహం

రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేసి.. హిందు, ముస్లిం, క్రిస్టియన్లు నమ్ముకున్న దేవుళ్లకు కూడా ద్రోహానికి పాల్పడ్డాడని మండిపడ్డారు. రేవంత్ పాపం ప్రజలకు శాపం కావద్దని, తాను తీర్థయాత్రకు బయలుదేరుతానని ప్రకటించారు. రుణమాఫీ చేసే దాకా, రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ పక్షాన మరో రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతామని చెప్పారు.

ప్లేసు.. డేటు.. డిసైడ్ చెయ్

'నువ్వు నిజంగనే రైతు రుణమాఫీ అయ్యిందనుకుంటున్నవా రేవంత్ రెడ్డి.. రైతులందరికీ రుణమాఫీ అయ్యిందని దమ్ముంటే నిరూపించు. ప్లేసు, డేటు, టైము నువ్వే చెప్పు, ఏ జిల్లాకు పోదాం, ఏ నియోజకవర్గానికి పోదాం, ఏ మండలానికి పోదాం, ఏ గ్రామానికి పోదాం. నీ నియోజకవర్గమా ? , నా నియోజకవర్గమా ? ఎక్కడికైనా పోదాం, నేనంటున్నది కరెక్టో, నువ్వంటున్నది కరెక్టో ఖుల్లం ఖుల్లా తెలుస్తది'

- రుణమాఫీపై హరీశ్‌రావు సవాల్

వచ్చే ఎన్నికల్లో అధికారం మనదే

- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం
- ఉమ్మడి వరంగల్ శ్రేణులతో కేటీఆర్



తెలంగాణ భవన్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో మాట్లాడుతున్న కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీ ఎనిమిది నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. శనివారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా నిత్యం ప్రజలతోనే ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన పడాల్సిన అవసరంలేదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాలుగేండ్ల కాలంలో పార్టీని బలోపేతం చేసుకుందామని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని, ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని వివరించారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు తగిన గౌరవం, గుర్తింపు కచ్చితంగా ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను, ప్రభుత్వ వైఫల్యాలు క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎదుట ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌తో కలిసి ఆందోళన చేస్తున్న రైతులు

632 మందిలో 14మందికే మాఫీ

- బౌరంపేట కోఆపరేటివ్ బ్యాంకులో కొర్రీ
- అబద్ధపు పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద
- సహకార బ్యాంకు ఎదుట రైతులు నిరసన

దుండిగల్, ఆగస్టు17: అసత్య ప్రచారం, అబద్ధపు మాటల పునాదులపైనే కాంగ్రెస్ రాష్ట్రంలో గద్దెనెక్కిందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ధ్వజమెత్తారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గండిమైసమ్మ చౌరస్తాలోని బౌరంపేట సహకార సంఘం బ్యాంక్ వద్ద రైతు రుణమాఫీ కాని వందలాది మంది బౌరంపేట్, దుండిగల్ గ్రామాల రైతులు శనివారం ఎమ్మెల్యే వివేకానంద ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గండిమైసమ్మ-దుండిగల్ మండలంలోని బౌరంపేట, దుండిగల్ బ్యాంక్‌లో 632 మంది రైతులు రుణం పొందితే కేవలం 14 మందికి రూ4.30 లక్షలను మాత్రమే ప్రభుత్వం రుణమాఫీ చేసిందని విమర్శించారు. మిగతా 618 మంది రైతులకు రూ.2.95 కోట్ల రుణాలను మాఫీ చేయాల్సి ఉన్నదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పనులు, వరినాట్లు పూర్తయినా ఇప్పటివరకు రైతు భరోసా ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ విద్దెల బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్, డైరెక్టర్లు భీమ్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, జీతయ్య, కృష్ణ, సత్తిరెడ్డి, ఈ శ్రీనివాస్, పాల్గొన్నారు.

సీఎస్‌సీఎస్ చైర్మన్‌తో మాజీ ఐఏఎస్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ) : మాజీ ఐఏఎస్ షఫీక్ ఉజ్జమాన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం.. సెంటర్ ఫర్ సోషల్ అండ్ కాన్‌స్టిట్యూషనల్ స్టడీస్‌అండ్ హెల్ప్ హైదరాబాద్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, సభ్యులతో శనివారం సమావేశమయ్యారు. వక్ఫ్ సవరణ చట్టం-2024పై చర్చించినట్టు తెలిసింది. సమావేశంలో ఖాద్రీ, షకీల్, మాజిద్, అన్వర్, సబా ఖాద్రీ, ఆరిజ్ మహ్మద్,అఫ్సర్ పాల్గొన్నారు.

విద్యాఫలాలు అందిరికీ అందేలా చూడండి: టీఆర్‌టీఎఫ్

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): విద్యా ఫలాలు అందరికీ అందేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని కోరింది. విద్యాసంస్కరణలకు ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబును టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్, ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి శనివారం సచివాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యా కమిషన్‌ను సైతం త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు.

హామీ నిజం.. అమలు అబద్ధం!

- బీఆర్ఎస్ హయాంలో 73శాతం.. ఇప్పుడు 32శాతమే
- బీఆర్ఎస్ లక్ష రుణమాఫీకి 36.68 లక్షల మంది అర్హులు
- కాంగ్రెస్ 2 లక్షల రుణమాఫీకి 22.37 లక్షల రైతులేనట!
- రైతులు, రుణాలు పెరిగితే.. మాఫీ తగ్గడమేంటన్న ప్రశ్నలు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీపై ఇచ్చిన మాటను కాంగ్రెస్ సర్కారు పూర్తిస్థాయిలో నిలబెట్టుకోలేకపోయింది. ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీని పాక్షికంగానే అమలుచేసింది. వివిధ కారణాలు, షరతులతో రూ.2 లక్షలకుపైగా రుణం ఉన్న రైతులను మర్చిపోయింది. ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఆగస్టు 15లోపు రైతులందరికీ రుణమాఫీ కాలేదు. అసంపూర్తిగా మాఫీ చేస్తే మొత్తం మాఫీ ఎలా అవుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రూ.2 లక్షలకుపైగా రుణాలున్న రైతులకు కూడా రుణమాఫీ చేసి ఉంటే, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదనే ఖ్యాతి దక్కేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఆగస్టు 15లోపు రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి, 'హామీ నిజం.. అమలు అబద్ధం' అనే విమర్శను ప్రతిపక్షాల నుంచి ఎదుర్కోవాల్సి వస్తున్నది.

31 వేల కోట్లకు చేసింది 17 వేల కోట్లే!

ప్రభుత్వ లెక్కల ప్రకారం 32.5 లక్షల మంది రైతులకు రూ.31 వేల కోట్ల రుణాలు మాఫీ కావాల్సి ఉన్నది. కానీ, 22.2 లక్షల మందికి రూ.17,869 కోట్లు మాత్రమే ప్రభుత్వం మాఫీ చేసింది. ఇంకా 10.3 లక్షల మందికి మాఫీ కాలేదు. వీరికి ఇంకా రూ.13,131 కోట్ల రుణాలు మాఫీ చేయాల్సి ఉన్నది. తొలి విడతలో 11.34 లక్షల మంది రైతులకు రూ.6,035 కోట్లు మాఫీ చేసింది. రెండో విడతలో రూ.1.5 లక్షల వరకు రుణం గల 6.40 లక్షల రైతులకు రూ.6,190 కోట్లు మాఫీ చేయగా, మూడో విడతలో రూ.2 లక్షల వరకు రుణం గల 4.46 లక్షల రైతులకు రూ.5,644 కోట్ల రుణాలను మాఫీ చేసింది. ఈ విధంగా నెల వ్యవధిలో మూడు విడతల్లో కలిపి 22.2 లక్షల రైతులకు రూ.17,869 కోట్లను మాఫీ చేసింది. ఇంతకు రెండింతల మంది రుణ విముక్తులు కాలేకపోయారు.

48 లక్షల మంది రైతులకు నష్టం

ఎన్నికల సమయంలో రైతులందరికీ రుణమాఫీ అని ప్రకటించిన రేవంత్‌రెడ్డి, అధికారంలోకొచ్చాక నిబంధనలు విధించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ నిబంధనలను వర్తింపజేయడంతో దాదాపు 48 లక్షల మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేకపోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్‌కార్డు లేకున్నా, ఆదాయపన్ను చెల్లించినా, అక్షర దోషాలున్నా, చిన్న చిన్న ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న, పెన్షన్ పొందుతున్న వారికి కూడా రుణమాఫీ కాలేదు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే దాదాపు 10.30 లక్షల మందికి మాఫీ కాలేదు. వాస్తవ లెక్కలు పరిశీలిస్తే, ఈ సంఖ్య అంతకు నాలుగింతలు ఉంటుంది. రాష్ట్రంలో రుణాలు తీసుకున్న రైతులు 70 లక్షల మంది ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ, మూడు విడతల్లో కలిపి 22.2 లక్షల మందికే రుణమాఫీ చేయడంతో ఇంకా 48 లక్షల మంది రైతులకు రుణమాఫీ కాకపోవడం గమనార్హం.

పెరిగిన రైతులు, సాగు, పంట రుణాలు..

రాష్ట్రంలో 2018తో పోల్చితే ప్రస్తుతం రైతుల సంఖ్య, సాగు భూమి విస్తీర్ణం పెరిగింది. దీంతో పంట రుణాలు తీసుకున్న వారి సంఖ్య కూడా పెరిగింది. కానీ ఇందుకు పూర్తి భిన్నంగా కాంగ్రెస్ సర్కారు రుణమాఫీలో రైతుల సంఖ్య భారీగా తగ్గించింది. రూ. లక్ష రుణం తీసుకున్న రైతుల సంఖ్యతో పోల్చితే రూ. 2 లక్షల రుణం తీసుకున్న వాళ్ల సంఖ్య సహజంగానే ఎక్కువ ఉండాలి. కానీ ఇందులోనూ సర్కారు మా